నిషేధిత జాబితా నుంచి తొలగింపుతో ఉపశమనం

• ఎమ్మెల్యే అనిల్‌కుమార్


సమస్యలను తెలుసుకుంటున్న అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): గత ప్రభుత్వ హయాంలో 22ఏ కింద నిషేధిత భూముల జాబితాలో రిజిస్ట్రేషన్లు జరగకుండా ఆంక్షలు విధించడంతో అనేక మంది ఇబ్బంది పడ్డారని, వీటిని తొలగించి ప్రజలకు ఉపశమనం కల్పించే కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 12న శ్రీకారం చుట్టనున్నారని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. 11వ డివిజన్లోని ఎన్టీఆర్‌నగర్, తదితర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతి ఇంటికీ వెళ్లి ఆరాతీసిన అనంతరం ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో అన్నింటినీ సరిదిద్దుతున్నారని, అయితే తమ పార్టీ ప్రజలకు చేసిందేమీలేదంటూ కొందరు మాట్లాడుతుండటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల్లోకి చంద్రబాబు వచ్చి, తనకోసారి అవకాశమివ్వాలని కోరడం హాస్యాస్పదమన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. కార్పొరేటర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలన జగన్‌తోనే సాధ్యం


గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రాష్ట్రంలో ప్రజారంజక పాలనను అందించడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని 23వ డివిజన్లో గల కల్యాణ్‌నగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. సంక్షేమ పథకాలపై కరపత్రాలను గడప గడపకూ వెళ్లి అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను సీఎం అందిస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు శ్రీనివాసులురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మర్రిపాడు జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు వెంకయ్య, నేతలు హరిబాబుయాదవ్, పుల్లారెడ్డి, కోటేశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తల్లీకుమార్తె ఆత్మహత్యయత్నం

నెల్లూరు(క్రైమ్): మద్యం తాగి నిత్యం వేధిస్తున్న భర్త చేష్టలు భరించలేక వివాహిత తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. పోలీసుల సమాచారం మేరకు.. బీవీనగర్‌కు చెందిన శ్రీనివాసులు, విజయలక్ష్మి దంపతులకు కుమార్తె ఉంది. మద్యానికి బానిసైన శ్రీనివాసులు నిత్యం భార్యను వేధించసాగాడు. ఈ నేపథ్యంలో విజయలక్ష్మి తన ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకోగా, మాత్రలు మింగి కుమార్తె ఆత్మహత్యయత్నానికి శుక్రవారం ఒడిగట్టారు. విషయాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన వీరిని జీజీహెచ్‌కు తరలించారు. తన భార్య ఏదో తాగి ఆస్పత్రిలో ఉందంటూ బావమరిది వెంకటకృష్ణకు శ్రీనివాసులు ఫోన్ చేసి చెప్పారు. నెల్లూరు చేరుకొని ఆస్పత్రిలో ఉన్న అక్క, మేనకోడలిని చూసి వెంకటకృష్ణ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి యజమానిపై దాడి

నెల్లూరు(క్రైమ్): ఇల్లు ఖాళీ చేయాలని కోరిన యజమానిపై అద్దెకుంటున్న వ్యక్తి దాడి చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. వేణుగోపాల్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఆటోడ్రైవర్ శేఖర్ తన ఇంటి కింది పోర్షన్‌ను ప్రసాద్ అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం అద్దెకు ఇచ్చారు. ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా ప్రసాద్‌ను కొంత కాలంగా శేఖర్ కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఇల్లు ఖాళీ చేయాలని కోరిన శేఖర్‌పై ప్రసాద్ శుక్రవారం దాడి చేసి గాయపర్చారు. ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని నవాబుపేట పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): యువతి అదృశ్యమైన ఘటనపై బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్లు కుమార్తె డిగ్రీ వరకు చదువుకొని నగరంలో బ్యాంక్ కోచింగ్ తీసుకుంటున్నారు. తన కుమార్తెను బంధువుల వద్ద వదిలి భార్యతో కలిసి వెంకటేశ్వర్లు ఈ నెల నాలుగున ఊరెళ్లారు. ఈ క్రమంలో గుడికెళ్తానని బంధువులకు చెప్పి ఇంటి నుంచి యువతి బయటకెళ్లారు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల విచారించగా ఓ వ్యక్తి బైక్‌లో వెళ్లారని స్థానికులు తెలిపారు. ఈ మేరకు యువతి తండ్రికి ఫోన్లో బంధువుల సమాచారమిచ్చారు. నెల్లూరుకు చేరుకున్న ఆయన బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సభ రేపు

నెల్లూరు(బృందావనం): పురమందిర ప్రాంగణంలోని ఏసీ హాల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సభను న్యాయవాది రమణారెడ్డి స్మృత్యర్థం సోమవారం నిర్వహించనున్నామని నిర్వాహకులు వినయ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాగుంట లేఅవుట్లోని తన నివాసంలో సుభద్రాదేవి, శ్రీమన్నారాయణ, మురళీమోహన్‌రావుతో కలిసి శనివారం ఆవిష్కరించారు.

ముగిసిన ఆదిశంకరాచార్యులు సంస్మరణోత్సవాలు



నెల్లూరు(బృందావనం): పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో చక్రాల వారి ట్రస్ట్ ఆదిశంకర ధ్యాన మందిర కమిటీ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఆదిశంకరాచార్యులు సంస్మరణోత్సవాలు శనివారంతో ముగిశాయి. రత్నశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీనరసింహారావు ముఖ్య ఉపన్యాసకుడిగా హాజరై ప్రసంగించారు. స్వామి సమయానందనాథ, ఆంజనేయవరప్రసాదరావు, నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, ఆనందకుమార్, వెంకటలక్ష్మీనరసింహం, తదితరులు పాల్గొన్నారు.

రేపట్నుంచి శిక్షణ



నెల్లూరు (టౌన్): గొలగమూడిలోని వెంకయ్యస్వామి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి గణిత రిసోర్స్ పర్సన్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుంచి నిర్వహించనున్నామని డైట్ ప్రిన్సిపల్ రమేష్ పేర్కొన్నారు. గొలగమూడిలోని ఆశ్రమ పాఠశాలను శనివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కోర్సు డైరెక్టర్‌గా డీఈఓ గంగాభవాని వ్యవహరించనున్నారని చెప్పారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 60 మంది గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శిక్షణకు హాజరుకానున్నారని వెల్లడించారు. సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఏఎంఓ సుధీర్‌బాబు, డైట్ సీనియర్ అధ్యాపకుడు బాలాజీరావు, డైట్ ఉపన్యాసకులు బోయదాస్, విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రథోత్సవం



నెల్లూరు(బృందావనం): ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని నేత్రపర్వంగా శనివారం జరిపారు. విశేషాలంకారంలో తీర్చిదిద్దిన రథంపై అన్నపూర్ణ, విశాలాక్షి సమేత కాశీవిశ్వనాథస్వామి సర్వాలంకారశోభితంగా కొలువై భక్తులను కటాక్షించారు. అర్చకులు విశ్వనాథ గురుకుల్, గణేష్ గురుకుల్ ఆధ్వర్యంలో వేదపండితులు విశేష పూజలు చేశారు. భక్తిగీతాలాపనలు, మంగళవాయిద్యాల నడుమ రథోత్సవం వేడుకగా జరిగింది. ఈఓ దర్గయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటరమణకుమార్, తదితరులు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఉభయకర్తలుగా జయరామయ్యనాయుడు, పద్మావతి, కృష్ణచైతన్యరెడ్డి, శ్వేత దంపతులు వ్యవహరించారు. వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నప్రసాద వితరణకు ఉభయకర్తలుగా రాఘవేంద్రరావు, వెంకటరమేష్‌కుమార్, కిషోర్‌కుమార్, సత్యనారాయణ, సులోచనమ్మ, నారాయణ, సుబ్బారావు, మాలకొండయ్య, తదితరులు వ్యవహరించారు.

భక్తిశ్రద్ధలతో అన్నమయ్య జయంతి



నెల్లూరు(బృందావనం): తాళ్లపాక అన్నమాచార్యులు జయంతిని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. తొలుత మందిరంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నమాచార్యులు వారికి పంచామృతాభిషేకాలు, సుగంధద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. ఉభయకర్తలుగా వసంతాదేవి కుటుంబసభ్యులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు గుప్తా, వెంకటరత్నం, కోశాధికారి మస్తాన్‌రావు, తదితరులు పర్యవేక్షించారు.

• మినీబైపాస్‌లోని అన్నమయ్య విగ్రహానికి సాహితీవేత్తలు పెరుగు రామకృష్ణ, సుజనారామం, వెంకటప్పయ్య, సంగీత విద్వాంసురాలు చిదంబరి పూలమాల వేశారు.

• తాళ్లపాక అన్నమాచార్య జయంతిని పురమందిరంలో నిర్వహించారు. త్యాగరాజ సాంస్కృతిక సభ, భారతి సంగీత విద్యాలయం, గురుత్యాగరాజ ఆర్ట్స్ అకాడమీ, రాజరాజేశ్వరి నృత్యనికేతన్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులు ప్రదర్శించిన అన్నమయ్య, వాగ్గేయకార సంకీర్తన విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. శాస్త్రీయ సంగీత, భరతనాట్య కళాశాల సద్గురు గానం అకాడమీని ఆదిశంకర విద్యాసంస్థల అధినేత పెంచలయ్య, లాయర్ వారపత్రిక సంపాదకుడు శివప్రభాత్‌రెడ్డి, చెన్నైలోని తమిళనాడు ప్రభుత్వ మ్యూజిక్ కాలేజీ విశ్రాంత అధ్యాపకురాలు కలైమామణి రాజేశ్వరి, హజరత్‌బాబు ప్రారంభించారు. తొలుత అన్నమాచార్యులు చిత్రపటానికి పూలమాల వేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలు గౌరి, ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రాంతీయ అధ్యక్షుడు బలరామయ్యనాయుడు, లక్ష్మీప్రసన్న, రమాదేవి, విదుమౌళి, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

రేపట్నుంచి యోగా శిక్షణ తరగతులు


మాట్లాడుతున్న నరసింహారెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఉచిత యోగా శిక్షణ తరగతులను సోమవారం నుంచి జూన్ పది వరకు నిర్వహించనున్నామని యోగా క్రీడా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. శాంతినగర్‌లోని నిర్మల సాధలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం, నగరంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో వేసవి ఉచిత యోగా శిక్షణా శిబిరాలను జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా యోగా క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని చెప్పారు. ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ విశ్వం, సెక్రటరీ బాల, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సామగ్రి వితరణ



నెల్లూరు(బృందావనం): వనంతోపు సెంటర్‌లోని జనహిత వాత్సల్య బాలలు, వృద్ధుల కేంద్రానికి నిత్యావసర సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగ సంఘ నేత సుధాకర్‌రావు మాట్లాడారు. మల్లికార్జునరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సతీమణి ఉషా, కుమారుడు సాయిసుమంత్‌రెడ్డి, సాయిభవ్య దంపతుల సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. మానవ సేవే మాధవ సేవ టీమ్ సభ్యులు పరిమళ, రవి, ఇందిర, రాఘవ, విశ్వనాథం, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): గాంధీబొమ్మ సమీపంలోని డీసీసీబీ వద్ద ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. డీసీసీబీ సీఈఓ శంకర్‌బాబు, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, బ్యాంక్ జీఎం సరిత, డీజీఎంలు నాగేంద్రకుమారి, ఉషారాణి, దయాకర్‌రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రావు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేతల ఆందోళన

నెల్లూరు (వేదాయపాళెం): మహిళా రెజ్లర్లకు మద్దతుగా సంతపేటలోని ఆజాద్ సెంటర్‌లో నిరసనను సీపీఐ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. పార్టీ నగర ఇన్‌చార్జి సిరాజ్, నేతలు షానవాజ్, అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, మధు, షబ్బీర్, లతీఫ్, యూసఫ్, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ప్రత్యేక పూజలు

నెల్లూరు రూరల్: వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ, మర్రిపాడు జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు వెంకయ్య, మల్లికార్జున్‌యాదవ్, రామిరెడ్డి, పెంచల్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు


మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు (బారకాసు): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. నగరంలోని 44, 46వ డివిజన్లలో గల పొగతోట, గాంధీబొమ్మ, ఆర్‌ఆర్ స్ట్రీట్, ట్రంక్‌రోడ్డు, పెద్ద బజార్ ప్రాంతాల్లో మస్టర్ పాయింట్‌ను శనివారం ఉదయం ఆరు గంటలకు కమిషనర్ తనిఖీ చేశారు. శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని కోరారు. పొగతోటలోని ఆస్పత్రులు, మెడికల్ షాపుల నిర్వాహకులు పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సమీపంలోని ఓ హోటల్ నిర్వాహకులు వ్యర్థాలను రోడ్డుపై వేయడాన్ని గుర్తించారు. పద్ధతి మార్చుకోకపోతే లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పెద్దబజార్‌లోని మాంసం మార్కెట్‌ను తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ సూచించిన ప్రమాణాలను జంతు వధశాలల్లో పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఎంహెచ్‌ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు పూర్తి చేయాలి

పడారుపల్లి, సుందరయ్య కాలనీ దండోరా కాలనీలోని 23 / 1, 2, 3 సచివాలయాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్షన్ రిజిస్టర్, నోటీస్ బోర్డు, హాజరు, స్పందన రిజిస్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.76.58 లక్షల మేర పన్నులను వసూలు చేశారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణోత్సవం



నెల్లూరు రూరల్: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవాన్ని కనులపండువగా శనివారం నిర్వహించారు. స్వామి, ఆదిలక్ష్మి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. గజవాహనంపై స్వామి, అమ్మవారు అర్ధరాత్రి ఊరేగారు. ఉభయకర్తలుగా హైమావతమ్మ, గోపాల్‌రెడ్డి, లచ్చారెడ్డి, పట్టాభిరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పర్యవేక్షించారు.

'నారాయణ'లో ఉచిత గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న వైద్యులు

నెల్లూరు(అర్బన్): గ్యాస్ట్రో ఎంట్రాలజీకి సంబంధించిన ఉచిత వైద్యసేవలను నారాయణ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రిలో సోమవారం నుంచి జూన్ ఏడు వరకు అందించనున్నామని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని నారాయణ ఆస్పత్రిలో డాక్టర్లతో కలిసి బ్రోచర్లను శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగం, ల్యాప్రోస్కోపిక్ సర్జరీలను తమ ఆస్పత్రిలోనే ప్రారంభించామని వివరించారు. లివర్, పాన్‌క్రియాస్, జీర్ణాశయ కేన్సర్, తదితర అన్ని రకాల వ్యాధులకు గానూ కన్సల్టేషన్‌తో పాటు రూ.మూడు వేల విలువైన రక్త పరీక్షలు, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, తదితరాలను ఉచితంగా చేస్తామని వివరించారు. అవసరమైన వారికి అబ్డామిన్ సీటీ స్కానింగ్‌ను 50 శాతం రాయితీతో చేస్తామన్నారు. ఇతర పరీక్షలు ఏమైనా అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. నెల్లూరులో మొదటగా ఇంటర్వెన్షనల్ సేవల విభాగాన్ని డాక్టర్ కృష్ణతేజ ఆధ్వర్యంలో ప్రారంభించామన్నారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యసేవలను అందించనున్నామని చెప్పారు. హెల్ప్ డెస్క్, అపాయిమెంట్ కోసం 96401 00555, 73311 70063 నంబర్లను సంప్రదించాలని సూచించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి శ్రీనివాస్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ద్వారకానాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'రత్నం' విజయకేతనం

నెల్లూరు (టౌన్): పదో తరగతి ఫలితాల్లో రత్నం విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనాన్ని ఎగురవేశారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సరస్వతీనగర్‌లోని రత్నం స్కూల్లో శనివారం అభినందించారు.

'ఓవెల్' ఉత్తమ ప్రతిభ



నెల్లూరు (టౌన్): పదో తరగతి ఫలితాల్లో ఓవెల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల డైరెక్టర్ వేణు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. సీఈఓ ప్రమీల, జీఎం మహదేవన్, ఈడీ బాలు, తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ' విజయదుందుభి

నెల్లూరు (టౌన్): పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. రామలింగాపురంలోని నారాయణ స్కూల్లో విద్యార్థులను అభినందించారు. డీజీఎం రమణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ నరేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఏఎమ్మెస్ ఇక్రా'లో..



నెల్లూరు (టౌన్): పరమేశ్వరినగర్‌లోని ఏఎమ్మెస్ ఇక్రా పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ మార్కులు సాధించారని కరస్పాండెంట్ ముక్తియార్ తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరిని అభినందించారు.

'సాయి మహావిద్యాలయ' ప్రభంజనం



నెల్లూరు(వేదాయపాళెం): పదో తరగతి ఫలితాల్లో వేదాయపాళెంలోని సాయి మహావిద్యాలయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని కరస్పాండెంట్ నారాయణ పేర్కొన్నారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించారు.

పోలీస్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ఎస్పీ అభినందన

నెల్లూరు(టౌన్): నగరంలోని కేఎస్ వ్యాస్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించారని నిర్వాహకులు తెలిపారు. వీరిని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు.

'ఎల్‌ఎల్‌ఎఫ్' విజయభేరి



నెల్లూరు(అర్బన్): పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించారని లిల్లీ లిటిల్ ఫ్లవర్ (ఎల్‌ఎల్‌ఎఫ్) పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వేదాయపాళెంలోని పాఠశాలలో అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. తమ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతను సాధించారని వివరించారు.